RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 సోమవారం08 జులై2024 పేజీలు : 6

Digital Edition

## తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.72 కోట్లు



మన సాక్షి గొంతుక డెస్క్

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం కోసం 24 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు.నిన్న స్వామివారిని 77,995 మంది భక్తులు దర్శించుకోగా 30,250 వేల మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు స్వామివారికి సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.72 ఆదాయం వచ్చిందని తెలిపారు.

## వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొనున్న తెలంగాణ సీఎం

### వైఎస్ షర్మిల ఆహ్వాన మేరకు నేడు విజయవాడకు సీఎం



మన సాక్షి గొంతుక డెస్క్:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరగనున్నా యి. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేతృత్వం లోజరిగే ఈ వేడుకలు గుంటూరు జిల్లా మంగళ గిరిలోని సీకె కన్వెన్షన్లో సభ జరుగనుంది. అంతకుముందే ఉదయం వైఎస్ షర్మిల ఇడుపులపాయ వెళ్లి వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన మీదట విజయవాడ చేరుకుంటారు. ఉదయం ఆంధ్రరత్న భవన్లో కాంగ్రెస్ నేతలు వైఎస్ కు నివాళి అర్పిస్తారు. ఇకసాయంత్రం జరిగే సభకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రానున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్కం ఠాగూర్ ముఖ్య అతిధిగా పాల్గొంటారని ఏఐసీసీ సీడబ్ల్యూసీ సభ్యుడు రుద్రరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి తెలిపారు. అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా పిసిసి అధ్యక్షురాలుకి సోనియా గాంధీ లేఖ రాసినట్లు తెలిపారు. ఆంధ్రరత్న భవన్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు రేవంత్ రెడ్డి స్పెషల్ ఫైట్లో చేరుకుంటారని తెలిపారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చెప్పట్టి వివిధ హోదాలో పని చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి రెండు సార్లు ముఖ్యమంత్రి, ఒకసారి ప్రతిపక్ష నేతగా పని చేసారన్నారు. రాజశేఖర్ రెడ్డి చేసిన సుదీర్ఘ పాదయాత్ర 2004లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిందని, వివిధ పథకాలు పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు.

## ప్రజలకు ఉచితంగా ఇసుక

మన సాక్షి గొంతుక /ఆంధ్ర ప్రదేశ్

రాష్ట్రంలో సోమవారం నుంచి ఉచితంగా ఇసుక విధానం అమల్లోకి రానుంది. దీనిపై ఆంధ్రప్రదేశ్ లో తెదేపా నేతృత్వం లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికలముందు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు నేటినుంచి చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల నేపథ్యంలో ఉచిత ఇసుక విధానానికి సంబంధించి అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. తొలి విడతలో భాగంగా జిల్లాల్లోని ఇసుక డంపింగ్ కేంద్రాల్లో నిల్వ చేసిన ఇసుకను సరఫరా చేయను న్నారు. ప్రభుత్వం వినియోగదారుల నుంచి ఏ విధమైన రుసుము వసూలు

వసూలు చేయకుండా ఉచితం గానే ఇవ్వనుంది. ఇసుక తవ్వకం ఖర్చులు, సీనరేజ్ ఛార్జీలను మాత్రమే ప్రజలు చెల్లించాల్సి ఉంటుంది. రానున్న మూడు నెలల్లో అవసరమైన ఇసుకపై ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసిన అధికారులు.. ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు. కూటమి ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం నేపథ్యంలో భవన నిర్మాణ రంగం పుంజుకుంటుందని ఆ రంగం ప్రముఖులు చెపు తున్నారు. గత ఐదేళ్లుగా ఇసుక లభ్యత తగ్గడం, రేట్లు అధికంగా ఉండటంతో భవన నిర్మాణ రంగం కుదేలైంది. దీంతో లక్షల మంది కార్మికుల కుటుంబాలు జీవనోపాధి కరువై రోడ్డున పడ్డారు.



### అంగరంగ వైభవంగాప్రారంభమైన

## బోనాల పండుగ

మన సాక్షి గొంతుక/ హైదరాబాద్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన హైదరాబాద్ గోల్కొండ బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పోతరాజుల నృత్యాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల మధ్య లంగర్ హౌస్ చౌరస్తాలో స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి అమ్మవారి తొట్టెలు, పలహారం బండికి పూజలు చేశారు. ఇక్కడే గోల్కొండ ఖిల్లా జగదాంబిక మాతకు పట్టువస్త్రాలు సమర్పించారు. కల్లు సాక పెట్టి ఉత్సవాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్పీకర్, మంత్రులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ సంస్కృతిని చెబుతూ సాంస్కృతిక బృందాలు, పోతరాజులు నృత్యాలతో అమ్మవారి తొట్టెల ఊరేగింపు గోల్కొండకు బయలుదేరింది. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉప మేయర్ శ్రీలతారెడ్డి, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కొత్వాల్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. గత ప్రభుత్వం తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి తీసుకెళ్లిందని, జగదాంబిక మాత ఆశీస్సులతో రాష్ట్రం ఈసంక్షోభం నుంచి బయటపడాలని స్పీకర్ గడం ప్రసాద్కుమార్ అన్నారు.



## ఆ దేవుడు కృపతో రాష్ట్రం సుభిక్షంగా



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక/ హైదరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరిదని,మతసామరస్యాన్ని కాపాడడంతోపాటు సర్వమతాలకుస్వేచ్ఛ, వారి భావజాలాన్ని వివరించుకునేందుకు, అవకాశం కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిఅన్నారు. ఆషాఢ మాసం ప్రారంభం సందర్భంగా ఇస్కాన్దేవాలయం(అబిడ్స్) ఆధ్వర్యంలో చేపట్టిన జగన్నాథరథయాత్రను ఆదివారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్స్టేడియంలో ఆయన ప్రారంభించారు. జగన్నాథునికిప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు చీపురుతోనూరథం ముందు శుభ్రం చేశారు. ఈ సందర్భంగాముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సుభిక్షంకోసం చేపట్టే ఈ యాత్రలో పాల్గొనడం ద్వారా మంచిఅనుభూతి కలిగిందన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా,సస్యశ్యామలంగా, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఇస్కాన్సంస్థ చేసే ప్రార్థనలు ఫలిస్తాయని బలంగావిశ్వసిస్తున్నానని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలనుప్రోత్సహించడం ద్వారా అందరూ సమానమే, మానవసేవేమాధవసేవ అనే సందేశాలు విస్తరింపజేయాలని ప్రభుత్వంప్రయత్నిస్తోందన్నారు.

## పోలీసుల నయా స్కెచ్...



### కూలీ వేషం లో పోలీసులు... పేకాటరాయుల అరెస్ట్

మన సాక్షి గొంతుక డెస్క్::

నిత్యం ఖాకీ యూనిఫామ్ వేసుకొనే పోలీసులు పేకాటరాయుళ్ల భరతం పట్టేందుకు కూలీ వేషం కట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పేకాట ఆడుతున్న వారిని పట్టుకోవాలని పోలీసులు రైతు కూలీల వేషం కట్టి పేకాట ఆడుతున్న స్థలానికి చేరుకొని పేకాట రాయుళ్లను అదుపులోకితీసుకున్నారు.పోలీసులకు ముస్తాబాద్ మండలంలోని బందనకల్ గ్రామ శివారు ప్రాంతంలో పంటపొలాల మధ్య పేకాటాడుతున్నారనే పక్కా సమాచారం అందింది. అయితే, పోలీస్ జీప్ రాగానే పరుగులు తీస్తున్నారనే విషయాన్ని గమనించి పోలీసులు కూలీలుగా మారి పేకాట స్థావరం వద్దకు చేరుకున్నారు. వ్యవసాయ కూలీలుగా భావించి పేకాట రాయుళ్ళు దర్జాగా పేకాట ఆడుతున్నారు.పొలం పనులకు కూలీలు వస్తున్నారనుకొని వారి దగ్గరకు వెళ్లే వరకు కూడా పేకాట ఆడుతున్నారు. పోలీసులు వారిని చుట్టుముట్టే వరకు వారికి అర్థం కాలేదు. చివరకు డ్రెస్ చూసి పేకాట రాయుళు హడలెత్తిపోయారు. పోలీసులు పేకాట ఆడుతున్న ఏడుగురుని అరెస్ట్ చేసి వారి దగ్గరి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురిపై కేసు నమోదు చేశారు. పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## రైతు ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

మన సాక్షి గొంతుక / ఖమ్మం



బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాలతో మృతి చెందిన రైతు బోజేడ్ల ప్రభాకర్ కుటుంబానికి న్యాయం జరగాలని ఆకాంక్షిస్తూ ఖమ్మం పోలీస్ కమిషనర్ ని కలిసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధుల బృందం, కలిశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం పొద్దుటూరు గ్రామం రైతు బోజేడ్ల ప్రభాకర్ ఆత్మహత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని మృతిని కుటుంబానికి సర్వత న్యాయం చేయాలని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధుల బృందం సభ్యులు మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆర్.జె.సి కృష్ణ పాల్గొన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గ పార్టీ ఇన్చార్జిగా ఉప్పల వెంకటేష్ గారిని ప్రకటించాలి.



కల్వకుర్తి నియోజకవర్గ %దీ=ూ% పార్టీ ఇన్చార్జిగా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ అధినేత, తలకొండపల్లి జడ్పిటిసి%గ్రూజ%, ఉప్పల వెంకటేష్ ను ప్రకటించాలని %దీ=ూ%పార్టీ మాడుగుల మండల యువ నాయకులు తెలగమల్ల వంశీ కోరారు, మాడుగుల మండలంలో %దీ=ూ% నాయకులు కార్యకర్తలు అయోమయంలో పడుతున్నారు ఉప్పల వెంకటేష్ గారిని %దీ=ూ% పార్టీ కల్వకుర్తి ఇన్చార్జిగా ప్రకటిస్తే కార్యకర్తలకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటారు, నియోజకవర్గంలో ఉప్పల వెంకటేష్ గారు సేవా కార్యక్రమము చేసి ప్రజలకి చాల దగ్గరయారని తేలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు
మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని అల్వాల రాజు అధ్యక్షాన జెండా కార్యక్రమానికి ఘనంగా నిర్వహించ అల్వాల్ రాజు జెండా ఎగరవేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఈ 30 సంవత్సరాల ఉద్యమ ప్రయాణంలో సమాజానికి అవసరమైనటువంటి ఆరోగ్య శ్రీ వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ సాధన తెల్ల తెల్ల రేషన్ కార్డ్ బియ్యం పెంపు ఉద్యోగాలలో ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్గీకరణ సాధించి మాదిగ మాదిగ ఉపకులాలకు 25వేల ఉద్యోగాలు మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఎస్సీ ఎస్టీ అట్రాస్టీ చట్టాన్ని కాపాడడం అనేక సమాజానికి అవసరమైనటువంటి కార్యక్రమాలను చేసి ఈ సమాజానికి సంక్షేమ పథకాలు అందించినటువంటి ఏకైక సంఘం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అని మందకృష్ణ మాదిగ నిజాయితీ నిబద్ధత అకుంఠమైనటువంటి పోరాట ఫలితమే ఈ 30 సంవత్సరాల వర్గీకరణ ఉద్యమమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి సీనియర్ నాయకులు నర్సింగరావు మాదిగ, ఎమ్మెస్పీ మండల ఇన్చార్జ్ పాకాల కుమ్మర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తుడుం రాజ్ కుమార్ మాదిగ, చింతల మధు కృష్ణ,పైసా ప్రసాద్ మాదిగ, చిల్లపురం శ్రీకాంత్ మాదిగ, కర్రె నవీన్ మాదిగ, కర్రే సిద్ధులు మాదిగ, అల్వాల స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు




## శివాలయం పునర్నిర్మాణం కోసం విరాళాలు అందజేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని విజయ దుర్గ మాత ఆలయ ప్రాంగణంలో శివాలయం పునర్నిర్మాణం చేయాలని వేద పండితులు చెప్పిన శాస్త్రీయమైన పద్ధతిలో నిర్మాణం చేపట్టుటకు నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున,వివిధ సామాజిక వర్గాలకుచెందిన కుల పెద్ద మనుషులు ప్రజా ప్రతినిధులు హాజయ్యారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు వారి వారి అభిప్రాయాలు వ్యక్త పరుస్తూ అమ్మవారి దుర్గ మాత ఉత్సవాల నిర్వహణకు సమయం తక్కువ ఉన్నందున వెంటనే శివాలయం గుడి నిర్మాణం పూర్తి చేసుకోవాలని దానికి బాధ్యులుగా ఒక కమిటీ కూడా ఉండాలని అలాగే నిర్మాణానికి నిధుల సమీకరణ చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి హాజరు అయిన పెద్దలు నిర్మాణానికి సహకరిస్తూ వారి యొక్క విరాళాలను ప్రకటించడం జరిగింది. కర్రె శ్రీనివాస్ 1లక్ష వెయ్యి పదహారు రూపాయిలు,బాల్దే మల్లేశం 1 లక్ష వెయ్యి నూట పదహారు రూపాయిలు,దోర్నాల వెంకటేశ్వర్లు 51 వేల నూట పదహారు రూపాయిలు,పిట్టల సత్యం 51 వేల నూట పదహారు రూపాయలు,కొంగరి అశోక్ 51 వేల రూపాయలు,వాంకుడోతు అనిత 21 వేల రూపాయలు,మేడ శ్రీనివాస్ 21వేయి రూపాయలు విరాళాలు అందించారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికై...

కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్..
సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద..
మన సాక్షి గొంతుక/ సూరారం/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 129 డివిజన్ గాజులరామారంనీకి చెందిన కార్తీక్ నేచర్స్ స్పేస్ వెంచర్లు గత పది సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మరియు రోడ్లు లేకపోవడం వలన ఒక చిన్న చినుకు పడ్డ ఇండ్లలోకి నీళ్లు రావడం రోడ్లలో పై వాటర్ నిలవడంతో కాలనీవాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు. రాబోయే వర్షాకాలంలో డ్రైనేజీలు నిండి రోడ్లు పై వర్షపు నీరు నిలిచిపోయి ఇండ్లలకు రావడం కాలనీవాసులు ఇబ్బందు పడుతున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను కలిసి కాలనీవాసులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై ప్రతినిత్యం ప్రజలతో మమేకమై ఉంటానని అతి త్వరలో డ్రైనేజ్ రోడ్ల సమస్యలు తీర్చేలా కృషి చేస్తానని తక్షణమే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, అనిల్, యుగంధర్,మూర్తి, గోపాల్ రెడ్డి, రవితేజ, నాగేశ్వరరావు, భాస్కర్, సుధాకర్, తిరుపతి, కళ్యాణ్, నరహరి, పవన్ రెడ్డి మరియు కాలనీ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలపై పెరుగుతున్న హింస మంచిర్యాల జిల్లాలో 5 మంది మహిళలుఆత్మహత్య



దాసరి రాజేశ్వరి ఐద్వా జిల్లా గౌరవాధ్యక్షురాలు
మన సాక్షి గొంతుక, జూలై 07. (చెన్నూర్)

మంచిర్యాల జిల్లాలో మహిళలపై రోజురోజుకు హింస పెరిగిపోతున్నది. గడిచిన నెల రోజుల్లో 5 మంది మహిళలు జిల్లాలో ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగింది. చెన్నూర్ మండల అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) జనరల్ బాడీ సమావేశం బండారి రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా దాసరి రాజేశ్వరి ఐద్వా జిల్లా గౌరవ అధ్యక్షురాలు హాజరయ్యి మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతున్న తప్పుడు విధానాల ఫలితవల్ల మహిళలపై హింస పెరిగిపోతున్నది. ఉద్యోగాలు లేక త్రాగుడుకు,గంజాయికి,జూదానికి అలవాటుపడిన మగవాళ్ళు మహిళలను హింసించే పద్ధతి జిల్లాలో పెరిగిపోయింది. పని స్థలాల్లో మహిళలకు గౌరవం ఇవ్వడం లేదు. పురుషులకు ఒక కూలి,మహిళలకు ఒక కూలి అనే పేరుతో మహిళల శ్రమను కూడా తక్కువ చేసి చూస్తున్నారు. తాము ఎదుర్కొంటున్న బాధలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక మహిళలు సతమతమైపోతున్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొచ్చిమని చెప్పుతున్న పాలకులు మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టలేకపోతున్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) చెన్నూర్ మండల జనరల్ బాడీ సమావేశం అనంతరం ఐద్వా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. చెన్నూర్ మండల నూతన కమిటీ

మేడి రాజేశ్వరి మండల గౌరవాధ్యక్షురాలు,బండారి రాజేశ్వరి అధ్యక్షురాలు

బోగే నాగజ్యోతి ప్రధాన కార్యదర్శి. రాతిపల్లి సంధ్య కోశాధికారి,తుమ్మ రేణుక,గావిడి భూదేవి ఉపాధ్యక్షులు. జడల యామిని,కామెర సరిత సహాయ కార్యదర్శి. కమిటీ సభ్యులు

బొడ్ల సరిత,బోయిరే రమదేవి,%ూఖ%.సహన బేగం,మద్ది శంకరమ్మ,గార్లను ఎన్నుకోవడం జరిగింది.

## ఆశ వర్కర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఆశ వర్కర్ల గౌరవ అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు ఆదేశానుసరం ఆశ వర్కర్ యూనియన్ (ఐ.ఎన్.టి. యూ.సి) ని.రాష్ట్ర అధ్యక్షురాలుగ మైముద,ప్రధాన కార్యదర్శి రజిత ఆధ్వర్యంలో జనగామ జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య సలహాదారులుగా వంగ నిర్మల,జిల్లా అధ్యక్షురాలుగా దార్న శ్రీదేవి

ప్రధాన కార్యదర్శిగా మూదాం రాజమణి,కోశాధికారిగా పసులాది శోభ,ఉపాధ్యక్షురాలుగా యాటెల్లి ప్రేమలత,బర్ల ఎలీషా, జిల్లా కమిటీ సభ్యులుగా సందేన అనిత,ఎనుముల ఎలేంద్ర,నర్మేటి శారద,మచ్చ మంజుల,రేణుక,ఎలీషా లను ఎన్నుకోవడం జరిగింది.

## ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి



మొక్కలు నాటిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి
మన సాక్షి గొంతుక న్యూస్

గండీడ్ జులై 7మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి కార్యకర్త అమ్మ పేరు తో ఒక మొక్క నాటలని చెప్పడం తో గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో కార్యకర్తలు తో కలసి మొక్కలు నాటారు, అలాగే ప్రతి కార్యకర్త కూడా మొక్కలు నాటలని చెప్పారు, జక్ల పల్లి, కప్లపూర్ గ్రామంలో కార్యకర్తలు తో సమావేశం అయ్యారు కార్యకర్తలు అండగా ఉంటానని ఎవరు అధైర్య పడద్దనిచెప్పారు ప్రతి గ్రామంలో కార్యకర్తలు స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మోహన్ గౌడ్, %ంఎ% మోర్చా మండల అధ్యక్షుడు నర్సయ్య, బుచ్చి రెడ్డి,బోయిని కృష్ణ ,శక్తీ కేంద్రం ఇంచార్జి రఘు, కేశవులు, పాండు, బాలయ్య,శేఖర్, గాజుల చెనయ్య, వెన్నచేడ్ శక్తీ కేంద్రం ఇంచార్జి గొడుగు రాములు, హరీష్ గౌడ్,జక్లపల్లి బూత్ అధ్యక్షుడు తిరుపతి, కాప్లపూర్ బూత్ అధ్యక్షుడు కృష్ణయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీ,ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన చెన్నూరు మండల కాంగ్రెస్ నాయకులు అయిత హేమవంతరెడ్డి



మన సాక్షి గొంతుక, జూలై 07. (చెన్నూర్)

చెన్నూరు మండలంలోని భీమారం జోడు వాగుల వద్ద రోడ్డు మరమ్మతుల కోసం కేంద్ర మంత్రి తో మాట్లాడి 80 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఆదివారం రోజు చెన్నూరు కాంగ్రెస్ నాయకులు అయిత హిమంత రెడ్డి భీమరం సంబంధించిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి పనులను పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.ఎంపీ ఎమ్మెల్యే చొరవతో ఈ రోడ్డుకు మరమ్మత్తులు జరుగుతున్నాయని టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో ఈ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదని పైగా బ్రిడ్జి సాంక్షన్ అయిందని.రేపు మాపు కడుతున్నామని.బ్రిడ్జి ప్రారంభిస్తున్నామని.మొక్కలనున్నరకి ప్రజలను మభ్యపెట్టి నానా హంగామా చేశారు. తప్ప వాళ్ళు చేసింది, ఏమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ముమ్మాటికి ఐదు ఆరు నెలలు అవుతున్న అందులో నాలుగు నెలలు ఎలక్షన్ కోడ్ ఉండె ఏమిచేయలేకపోయాం. మిగతా రెండు నెలల్లోనే ఎమ్మెల్యే చెన్నూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. అందులో భాగంగానే శుక్రవారం రోజున పెద్ద పెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి జోడు వాగుల సమీపంలో చెడిపోయిన రోడ్డును, బ్రిడ్జ్ పరిశీలించి అధికారులను పిలిపించుకుని వారిసాలహాలతో దగ్గరవుండి పనులను ప్రారంభించచారు. పనులు ప్రారంభించిన రెండు రోజులలోనే రోడ్డుపైన ఉన్న గుంతలు పూడ్చి వాహనదారురాలకు,ప్రజలకు ఇబ్బంది కాకుండా వెలువెంటనే మనమత్తులు చేయించారు. మాఎమ్మెలే,ఎంపీ,ప్రజలకు అందుబాటులో ఉంది ఎవరికి కష్టంవచ్చిన వెంటనే స్పందించి వారి కష్టాలను తీర్చే అపతభాంధావులు వారికి చెన్నూరు నియోజకవర్గం ప్రజలు కృతజ్ఞత తెలిపారు.

## 50 వేలు ఆర్థిక సహాయం అందించిన బాల్య మిత్రులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/లింఘాల ఘనపురం:

లింగాల గణపురం మండలంలోని నవాబుపేట జడ్పీ ఉన్నత పాఠశాల 2002-2003 సం 10వ తరగతి విద్యను అభ్యసించిన పటేల్ గూడెం గ్రామానికి చెందిన డి.శ్రీనివాస్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న నవాబుపేట,వడ్డిచెర్ల పటేల్ గూడెం గ్రామాల బాల్యమిత్రులు అందరూ కలిసి రూ.50 వేలు సేకరించి,నగదును హైదరాబాదులోని తన నివాసంలో శ్రీనుకు తమ గురువు ప్రకాష్ టీచర్ ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థు లు అమృతం రాములు,ఉపేందర్,కుమార్, మహేష్,భాగ్యలక్ష్మి,కె.వరలక్ష్మి, వరలక్ష్మి (సునీత),సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల జెండా పండుగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల జెండా పండుగ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శాగ పృథ్వీరాజ్ జండా ఆవిష్కరించగా తదనంతరం ఎంఎస్పి జనగామ జిల్లా నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఉద్యమ ఫలితాలను పోరాట విజయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు,గ్రామ కార్యదర్శి సంకటి శ్రీధర్ మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడు కానుకుంట్ల కార్తీక్ మాదిగ,ఉపాధ్యక్షుడు కంత్రి అనిల్ మాదిగ,సోషల్ మీడియా నిర్వాహకులు నిర్మల వినయ్ మాదిగ,గ్రామ మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్,మూల రవి గౌడ్,మహమ్మద్ ఇబ్రహీం, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోదల వంశీధర్ రెడ్డి,నాయకులు అంబాల సంపత్ గౌడ్,బాల్దే సిద్ధిలింగం,బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు బుడిగే శ్రీనివాస్ గౌడ్,బిజెపి బూత్ అధ్యక్షులు బండ మల్లికార్జున్,విశ్వకర్మ సొసైటీ నాయకులు కూరోజు రాజు,రాము గుప్తా,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సంకటి రమేష్,మాదిగ కుల పెద్దలు నరసయ్య,గ్రామపంచాయతీ సిబ్బంది బొట్ల ఎల్లమ్మ,కేశపురం సుగుణమ్మ,కళ్లెం ఎల్లమ్మ,నిర్మాల బాలకృష్ణ,పాశం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పగిడిపల్లి సుధాకర్ కు ఆత్మీయ సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ 30వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జనగామ జిల్లా ఓబుల్ కేశపురం గ్రామానికి చెందిన కవి,కళాకారులు పగిడిపల్లి సుధాకర్ కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ,కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్,కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ ల సారథ్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా పగిడిపల్లి సుధాకర్ మాట్లాడుతూ నా యొక్క సేవలను గుర్తించి నన్ను సన్మానించడం నా బాధ్యతను పెంచిందని నన్ను ప్రోత్సహించిన నా కళాకారులు కడారి శీను,రాగల్ల నరేష్ లకు అభినందనలు తెలిపారు.

## వర్ధన్ ఆశ్రమంలో చిన్నారులకు అన్నదానం పండ్లు పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణానికి చెందిన చిన్నం అశోక్ స్వరూప కుమారుడైన సాయి అద్విత్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వర్ధన్ ఆశ్రమంలో చిన్నారులకు అన్నదానం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా యువజన నాయకుడు వేమల్ల అభిలాష్,పాముకుంట్ల మణిదీప్ గౌడ్ హాజరై మాట్లాడుతూ చిన్నారులకు అన్నదానం చేయడం చాలా తృప్తిగా ఉందన్నారు.చేరదీసిన ఆశ్రమ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.సేవ చేసేందుకు ప్రేరణ కల్పిస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్ సంస్థ సభ్యులను ప్రశంశించారు.ఈ కార్యక్రమంలో జోగు భాస్కర్,ప్రసాద్ రంజిత్,జోగు ఉదయ్,గుజ్జుల నాలిన్,రోహిత్ , సాయి,మను,నాని,ఆలకుంట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మన సాక్షి గొంతుక/రాజాపేట:

మండలంలోని సోమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006-2007 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకొని తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తులను కుటుంబస్థితిగతులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా వారికి విద్యాభివృద్ధులు నేర్పిన గురువులకు ఘన స్వాగతం పలికి వేదికపై శాలువా, పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులంతా సహపంక్తి భోజనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురువులు,మహేందర్ రెడ్డి,మల్లారెడ్డి,వంశీకృష్ణ ప్రభాకర్,దశమంత రెడ్డి,శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.